ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 35
సంచిక : 35
పేజీలు : 3
గురువారం, సెప్టెంబర్ 11, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## తెలంగాణ పోరాట స్ఫూర్తి ఐలమ్మ

**• జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా, సెప్టెంబర్ 10,పాల్వంచ**:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ గారి పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకత్వం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆమె జీవితం నుంచి తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకి మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘ నాయకులు అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేష్, జంగంపల్లి రాజు, దురిశెట్టి కుమార్, విజయలక్ష్మి, కొదుమూరి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం లేఔట్‌లు జారీ

**• కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**• కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్**



**టీ మీడియా, సెప్టెంబర్ 10, ఖమ్మం:**ఖమ్మం నగరంలో లేఔట్ అనుమతుల జారీ అంశంలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలేఔట్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. చివరి నిమిషంలో నాలా కన్వర్షన్ సంబంధించి ఫీజు చెల్లింపులు చేసి సమావేశానికి తీసుకుని వచ్చిన ప్రతిపాదనలు మరోసారి పరిశీలించి పూర్తి స్థాయిలో అన్ని నిబంధనలు పాటిస్తున్నారో లేదో గమనించాలని కలెక్టర్ అన్నారు.లేఔట్ లో అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతులలోని నిబంధనలు అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సుడా సిపిఓ., పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఈఈ తానేశ్వర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్లు ఖమ్మం అర్బన్ సైదులు, ఖమ్మం రూరల్ రాంప్రసాద్, రఘునాథ పాలెం శ్వేత, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ స్ఫూర్తితో వార్షికోత్సవాలు

**• సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా**

**టీ మీడియా, సెప్టెంబర్ 10 ,ఖమ్మం:**చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్లో బుధవారం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు వై. విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మ చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన చారిత్రిక ఉద్యమంలో 4వేల మంది అసువులు బాశారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. దున్నేవానికి భూమి అనే నినాదం ప్రారంభమైందని, ప్రభుత్వాలు చట్టం చేశాయని, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా భూమి హక్కులు సాధించుకున్నారని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధపోరాట వార్షికోత్సవాలు నిర్వహించాలని కోరారు. వీరనారి చాకలి ఐలమ్మ పాలకుర్తి గ్రామంలో విసునూరు దొరకు వ్యతిరేకంగా తన కౌలు భూమి రక్షణ కోసం ఆంధ్ర మహాసభలో చేరి, విస్నూరు దొరకు వ్యతిరేకంగా వీరోచితంగా కమ్యూనిస్టు పార్టీ సహకారంతో పోరాడిందని,కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం సిపిఎం పోరాడుతుందన్నారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని, రమేష్, బొంతు రాంబాబు, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటి సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, ఎస్.కె.వి.ఎ.మీరా, మల్లెల సన్మంతరావు, మెరుగు రమణ, దుగ్గి కృష్ణ, జిల్లా నాయకులు ఆర్.ప్రకాష్, బోడపట్ల సుదర్శన్, పార్టీ రాష్ట్ర నాయకులు పి. రాజారావు, వై శ్రీనివాసరావు వాసిరెడ్డి వీరభద్రం, కళ్యాణం నాగేశ్వరరావు, మధు, అఫ్జల్, పగడాల నాగేశ్వరరావు, గంగాధర్, కిలారి సురేష్, జె.వెంకన్న బాబు, వీరారెడ్డి, గుమ్మడి బిక్షం, రజిత, పగడాల నాగేశ్వరరావు, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ విద్యపైన దృష్టి పెట్టాలి

**• కొర్స నర్సింహా మూర్తి**

**టీ మీడియా,సెప్టెంబర్10, ములుగు బ్యూరో** :వాజేడు, వెంకటాపురం ఏజెన్సీ మండలాల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది అని. ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు . వెంకటాపురం, వాజేడు మండలాల్లో విద్యార్థులు పదులు సంఖ్యలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు మాత్రం ఒక్కొక్కరే ఉన్నారు అని ఆయన అన్నారు.బుధవారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో జిల్లా విద్యా శాఖా అధికారి సిద్దార్థ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి 11 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి కానీ ముప్పై శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే ఉన్నాయి అని డిఈఓ సిద్దార్థ రెడ్డి కి వివరించారు . ఏకోపాధ్యాయ పాఠశాలలు కేవలం కేర్ టేకింగ్ స్కూల్స్ వలే నడుస్తున్నాయి అన్నారు . విద్యా బోధనా సరిగా జరగడం జరగడం లేదన్నారు . పాఠశాలకు ఒకే ఉపాధ్యాయుడు ఉండడంతో సమయం మొత్తం పిల్లలను కంట్రోల్ చేయడానికే సరిపోతున్నది అన్నారు. ప్రాథమిక ఉచిత నిర్బంధ విద్య గిరిజన విద్యార్థులకు అందడం లేదన్నారు . 317 ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన కొందరు ఉపాధ్యా యులు సమయ పాలనా పాటించడం లేదు. జిల్లా కేంద్రాల నుండి వందల కిలోమీటర్లు ప్రతి రోజూ ప్రయాణం చేసి పాఠశాలకు వస్తున్నారు. ఆ ప్రయాణంలో అ ల సి పో ం ు ు న ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రంగా బోధించలేక పోతున్నారు అని



అందువల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలియజేసారు . విద్యా బోధనలో టి ఎల్ ఎం మెటీరియల్ ఉపయోగించడం లేదు. కుర్చీకి పరిమితమై పాఠాలు బోధిస్తూ ఉన్నారు అని విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు . తమ బిడ్డల క్వాలిటీ చదువుల కోసం పేద గిరిజన బిడ్డల బ్రతులను కాలరాస్తూ ఉన్నారు అని వినతిపత్రం లో పేర్కొనట్టు తెలిపారు. ప్రతి నెల వేల రూపాయల ఏజెన్సీ అలవెన్స్ లు తీసుకుంటూ జిల్లా కేంద్రాల నుండి వస్తున్నారు.ఎక్కువ సమయం సెల్ ఫోన్ తోనే గడుపుతున్నారు అని అన్నారు . పాఠశాల సమయాన్ని వృధా చేస్తున్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటేనే గిరిజన విద్యార్థులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు . చదవడం రాయడం, చతుర్విద ప్రక్రియలు చేయలేక పోతున్నారు. ఐదో తరగతి విద్యార్థులు ఆంగ్లం చదవలేక పోతున్నారు అని పేర్కొన్నారు. వెంకటాపురం మండల పరిధిలో ఏకన్న గూడెం పాఠశాలలో (32) మొట్ల గూడెం12 బర్లగూడెం 27, శాంతి నగర్ 17 కోయబెస్తా గూడెం 13, యోగితానగర్17 ముత్తారం 37 వాజేడు మండలం లోని బిజినె పల్లి 17, మొరుమూరు 21 మొరుమూరు కాలని 22 అరుణాచలం పురం 20 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఏజెన్సీ లో నిరక్ష రాష్యత లేకుండా చేయాలనీ కోరినారు. పెనుగోలు కాలని గ్రామం లో ఇరవై మంది విద్యార్థులు ఉన్నారని ఒక పాఠశాల మంజూరు చేయాలనీ కోరినట్లు నర్సింహా మూర్తి తెలిపారు. పాయం అజయ్, ఉయిక మహేష్, బొగ్గుల నారాయణ, పాయం నర్సింహా రావు , శ్యామల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రైతు మృతి



**టీ మీడియా అక్టోబర్ 10,మధిర:** పిడుగుపాటుకు రైతు మృతి చెందిన సంఘటన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో బుధవారం జరిగింది. మడుపల్లికి చెందిన గడిపూడి వీరభద్రరావు (56) తన పొలంలో నాలుగు రోజుల క్రితం మిర్చి మొక్కలను నాటాడు. అరకతో వేరే వ్యక్తి ద్వారా మిర్చి తోటలో పనులు చేయిస్తున్నాడు. ఆ క్రమంలో ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో పెద్ద శబ్దంతో పిడుగు పడింది. రైతు వీరభద్రరావు పిడుగుపాటుకు అక్కడికక్కడే మృతి చెందాడు. అరక దున్నుతున్న వ్యవసాయ కూలీ షాక్ గురికావడంతో మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరభద్రరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## స్థానిక ఉపాధ్యాయులకె సన్మానం

**-విద్యాశాఖ అధికారి తీరుపై విమర్శలు**

**టీ మీడియా, సెప్టెంబర్ 10 పినపాక:** ఉపాధ్యాయ దినోత్సవం నిమిత్తము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మండలానికి ఐదు వేల రూపాయల చొప్పున నిధులను విడుదల చేయటం జరిగింది. ఈ నిధులతో ప్రతీ మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి. ఈవిధంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరిగినవి, కాని పినపాక మండలం లో మాత్రం ఎం యి ఒ అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులను పరిగణలోకి తీసుకుని కార్యక్రమం నిర్వహించాల్సినది పోయి కేవలం స్థానిక సంస్థల ఉపాధ్యాయులకె సన్మాన కార్యక్రమం పరిమితం చేయుటపట్ల, మండలం లో పనిచేయుచున్న కే జి బి వి, మినీ గురుకులం, గిరిజన సంక్షేమ శాఖ లకు చెందిన ఉపాధ్యాయులను మరియు సి ఆర్ పి లను విస్మరించటం పట్ల పలువురు నిరసన వ్యక్తపరుస్తున్నారు, ఇకముందు అయినా ఎం యి ఒ అన్ని శాఖాల ఉపాధ్యాయులను సమాన దృష్టితో చూడాలి అని పలువురు కోరుతున్నారు.




## రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి

**-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

**టీ మీడియా, సెప్టెంబర్ 10, కొత్తగూడెం:**

ఈ నెల 13న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగ జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ బుధవారం లైబ్రరీ మీటింగ్ హాల్ లో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో తెలిపారు. న్యాయవాదులు తమ వివాదాలను సామరస్యంగ మరియు త్వరగ పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీ కాదగిన సివిల్, క్రిమినల్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు , ఎన్. ఐ యాక్ట్ మరియు మీడియేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున కక్షిధారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, గోపికృష్ణ, అడపాల పార్వతి, చిన్ని కృష్ణ, పురుషోత్తం రావు నిరంజన్ రావు, సీనియర్ జూనియర్,న్యాయవాదులు పాల్గొన్నారు.



## పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

**టి మీడియా, సెప్టెంబర్ 10,పినపాక ప్రతినిధి:**

తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మని మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ అన్నారు.బుధవారం అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు చెన్నూరి అంతయ్య, రాచమల్ల ఎల్లయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంకమటం నరేష్ మాట్లాడుతూ,బాంచన్ దొర కాల్ మొక్త అన్న చేతులే బందూకులై సాయుధ పోరాటానికి నాంది పలికిన వీరనారిగా, నిజాం నియంతృత్వ పాలనపై తిరుగుబాటు చేసిన యోధురాలు ఐలమ్మ అని తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోండి



**టీ.మీడియా,సెప్టెంబర్10,చింతూరు:**రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సరికొత్తగా పంపించబడిన స్మార్ట్ రేషన్ కార్డు లను తహసిల్దార్ సయ్యద్ హుస్సేన్, చింతూరు సర్పంచ్ కారం కన్నారావు ఆధ్వర్యంలో బుధవారం చింతూరు సచివాలయంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు మండల టిడిపి అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ– రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేయడం జరిగిందని చింతూరు డిపోకు 1146 స్మార్ట్ కార్డులు రావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశ పెట్టిందనీ అన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను వినియోగించి స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని , కార్డు ద్వారా రేషన్ తీసుకున్న వెంటనే రాష్ట్ర , జిల్లా స్థాయిలో అధికారులకు సమాచారం అందేలా వ్యవస్థను " ప్రభుత్వం తయారు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఇలా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఆమల, వైస్ ఎంపీపీ చిన్ని, మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, మాజీ మండలాధ్యక్షుడు ఇల్లాచిన్నరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి. సాల్మన్ రాజు, మహిళ నాయకురాలు మంగవేణి, తెలుగుదేశం నాయకులు, ఆసిఫ్, రామారావు, ఓ నరసింహారావు, సురేష్ చౌదరి, కూటమి నాయకులు బంగారు లక్ష్మణ్, పాల్గొన్నారు.




## యశోదలో 79 ఏళ్ల వృద్ధురాలికి చికిత్స

**● శ్వాస, గుండె సమస్య లుచికిత్స నిర్వహించిన పల్మోనాలజీ బృందం**

**టీమీడియా, ఖమ్మం :** శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది (గ్రేడ్ఎంఎంఆర్ సీ), పొడి దగ్గు, శరీర నొప్పులు కరోనరీ ఆర్టరీ వ్యాధి, డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2, రక్తపోటు బ్రోన్సియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో అడ్మిట్ అయిన 79 ఏళ్ల మహిళ జానికమ్మ మేదరపుకు యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం విజయవంతంగా చికిత్స అందించింది. హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి, పేషేంట్ పరిస్థితి క్లిష్టంగా ఉంది. అధిక రక్తపోటు, కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా మరియు హైపోకలేమియా సమస్యలు ఉన్నాయి. 2డీ ఎకో, ఏబీజీ సీటీ థొరాక్స్ సహా అవసరమైన పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్ఫెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాయి. ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడింది, ఇందులో యాంటీబయాటిక్స్, నెబ్యులైజేషన్, నాన్–ఇన్వాసివ్ వెంటిలేషన్, హైపర్ టెన్షన్ కోసం ఎన్ టీజీ ఇన్ఫ్యూషన్, ఇన్సులిన్ ఇన్ఫ్యూషన్ మరియు పొటాషియం కరెక్షన్ ఉన్నాయి. పల్మనాలజీ, కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో, పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించారు మరియు ప్రస్తుతం క్లీనికల్గా స్థిరమైన, ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ విశ్వేశ్వరన్ బి మాట్లాడుతూ, “పేషేంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనది. సకాలంలో చికిత్స అందించడం, అధునాతన పల్మనరీ కేర్ మరియు కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా, మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగాము. తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషేంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుంది” అని పేర్కొన్నారు.

## లోహిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 10, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం వెంకట్యాతండాలో బుధవారం లోహిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దొంగతనాలు, గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత కోసం లోహిత శ్రీ ఫౌండేషన్ వెంకట్యాతండా లో రూ.20వేల ఖర్చుతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బానోత్ బాలు నాయక్ అన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఆసంఘటిత కార్యక్రమాలు తగ్గుతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు పై ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ బాలునాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య రామ్ సింగ్, బానోత్ సెట్రామ్, భుక్య బావుసింగ్, గుగులోత్ బాలాజీ, భూక్య బిచ్చు, బానోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ శివ, బానోత్ ఇంద్రజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమం



**టి మీడియా, సెప్టెంబర్ 10, పినపాక ప్రతినిధి:**కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బూర్గంపాడు బస్టాండ్ సెంటర్ లో ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా మేనేజర్ సత్య కుమార్ గారి పర్యవేక్షణలో పోలూరి రాము జానపద కళాబృందం వారిచే, పల్లె సుద్దులు కళారూపాల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి ఎలా వస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన, సుఖ వ్యాధులు ,ఎఆర్టీ, ఐసీటీసీ సేవలు,1097 టోల్ ఫ్రీ నెంబర్,రక్తదానము అనేక ఆరోగ్య అంశాల పైన కళారూపాల ద్వారా, నాటికల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతీలో వివరించారు . ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ వీరయ్య, సెక్యూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ హరికృష్ణ,సెక్యూర్ సిబ్బంది జిఎన్ఎమ్ పద్మ, కళాకారులు పోలూరి రాము, కొచ్చర్ల గురవయ్య, ఊటుకూరి రాంబాబు, గంట నాగలక్ష్మి, కళాకారులు మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.




## మేజర్ కు సాగర్ నీళ్లు విడుదల చేయాలి

**-ఎస్ ఇ కి వినతి పత్రం**

**టీ మీడియా ,సెప్టెంబర్ 10, కొణిజర్ల :**వర్షాకాలం అయినా సరిగా సాగర్ కాలువ నీళు రాక వరి పొలాలు ఎండిపోతున్నాయని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు బండారు సత్యనారాయ ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిధిలో సాగర్ కాలువ నీళ్లు మేజర్ కు వెళ్లే కాలువ లకు నీళ్లు విడుదల చేయాలి అని భారతీయ కిసాన్ ఆధ్వర్యంలో ఎస్ ఇ నీ కలిసి వినతి పత్రం అందజేశారు.సార్ కాలువ నీళ్లు పే ఆధారపడి చాలా మంది రైతు వరి సాగు చేస్తున్నారు. గత 20 రోజులుగా సాగర్ నీళ్లు రాక వరి పొలాలు ఎండిపోతున్నాయని. సాగర్ నీళ్లు విడుదల చేసి రైతులు తోడ్పడాలని వరి పొలాలు ఎండిపోకుండా చూడాలని కోరారు. ఎస్ ఇ స్పందిస్తూ గురువారం తెల్లవారుజాము కల్లా విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అలా లేని పక్షంలో నిరసన కార్యక్రమం చేపడతామని వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జోన్ కార్యదర్శి మందడపు రామారావు,జోన్ అధ్యక్షులు మల్లెంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోమట్లగూడెంలో సోసైటీ సేల్ పాయింట్ ప్రారంభం

**టీ మీడియా, సెప్టెంబర్ 10, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో బుధవారం కోమట్లగూడెం గ్రామంలో సేల్ పాయింట్ ప్రారంభించారు. రైతులను యూరియా ఇబ్బందులు తొలగించటానికి కోమట్లగూడెంలో సేల్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. సేల్ పాయింట్‌ను సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపీ, ఏవో బీ.అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు కోమట్లగూడెం ఎరువుల విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా డిమాండ్‌ను అధికమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. సింగరేణి మండలంలో మరిన్ని సేల్ పాయింట్ల ఏర్పాటుకు ప్రతిపాధించించటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, సీఈవో బొల్లు హనుమంతరావు, రైతులు కల్తి రాంప్రసాద్, ఈజ్మీర ఈర్యా తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ స్పూర్తితో ప్రజాపోరాటాలు

### గాంధీనగర్‌లో ఐలమ్మ వర్ధంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, సింగరేణి (కారేపల్లి) :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ(చిట్యాల ఐలమ్మ) తెగువ,స్పూర్తి నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. బుధవారం గాంధీనగర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి ని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశంలో భూసంస్కరణలు అనే అంశం తెరపైకి తీసుకవచ్చిందన్నారు. పాలకులకు ఇష్టం లేకున్నా భూములు పంచాల్సి వచ్చిందన్నారు. ఐలమ్మ సూర్పితో ప్రజాపోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్, ముండ్ల ఏకాంబరం, సీనియర్ నాయకులు కేసగాని రామ్మూర్తి, ఎజ్జు రత్నం, రాకూరి రమేష్, కే.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక ను పెంచుతున్న

### -ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్



**టీ మీడియా, సెప్టెంబర్ 10 , మహబూబాబాద్** :ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో - ఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి పాఠశాలలో ఉపాధ్యాయలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రియేటివిటీ క్లబ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయలకు సైన్స్ మరియు పెయింటింగ్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇంచార్జి(ఏసీజీఈ) మందుల శ్రీరాములు, క్రియేటివ్ క్లబ్ కో-ఆర్డినేటర్ మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీజీఈ మందుల శ్రీరాములు మాట్లాడుతూ పర్వతగిరి గ్రామంలో ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించి, విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైన్స్, ఆర్ట్ కార్యక్రమాలలో నైపుణ్య కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలలో ఇలాంటి సైన్స్, ఆర్ట్స్ నైపుణ్యాలు వెలికి తీయాలి. మనకు కూడా ఇలాంటి శిక్షణలు అవసరం అని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ సేవలు చేసి మంచి గుర్తింపు తెచ్చి అత్యుత్తమ స్థానంలో ఉండాలని ఏసీజీఈ శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందనలు తెలియజేసారు. ఇలాంటి సృజనాత్మకతను కలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం అని, ఇలాంటి చక్కటి కార్యక్రమాలు చేస్తున్న ప్రథమ్ సంస్థ మహబూబాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి, క్రియేటివ్ క్లబ్ కో-ఆర్డినేటర్ మల్లయ్య ని ఏసీజీఈ అధికారి శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇల్లందు రహదారి మరమ్మతులు చేయాలని సీపీఐ(ఎం) నిరసన



**టీ మీడియా, సెప్టెంబర్ 10, సింగరేణి (కారేపల్లి) :** ఖమ్మం-ఇల్లందు ప్రధాన రహదారిలోని గాంధీనగర్ గేటు, కొమ్ముగూడెం సమీపంలో మోకాళ్ల లోతు గుంతలు పడి రాకపోకలకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డుపై ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ వివిధ ట్యాక్స్‌ల పేరుతో వాహనదారుల నుండి పన్నులు వసూళ్ల చేస్తున్న ప్రభుత్వం పేదలు వినియోగించే రహదారుల మరమ్మతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం ప్రధాన రహదారికి నిధులు ఇవ్వని దుస్థితి నెలకొందన్నారు. ఫ్యూచర్ సిటీ, ఓఆర్ఆర్, త్రిబుల్ ఆర్ పేర్లతో కొత్త రహదారులు నిర్మిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి, గుంతలు పడ్డ రహదారులకు మరమ్మతులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం ఈ రహదారులపై తిరుగుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యను గమనించకపోవడం విచారకరమన్నారు. రోడ్డు సమస్యను ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మించాలని లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉధృతముగా పోరాటాలు చేస్తామని నరేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు కేశగాని ఉపేందర్, కేశగాని రామ్మూర్తి, ఈసాల పగడయ్య, ఎజ్జు రత్నం, రాగూరి రమేష్, ఎండి ఇస్మాయిల్, కే.నీలిమ పాల్గొన్నారు.




## సైబర్ క్రైమ్ బాధితులుగా మారవద్దు

### ఏకలవ్య లో ఫోక్సో పై అవగాహన సదస్సు

**టీ మీడియా, సెప్టెంబర్ 10, సింగరేణి (కారేపల్లి) :** రేలకాయలపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో బుధవారం సైబర్ నేరాలు, బాలల రక్షణ, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి , ఎస్ఐ బైరు గోపీ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. సీఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్స్ బాధితులుగా మారకూడదని, సైబర్ బుల్లీయింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు. పోక్సో చట్టం గురించి వివరించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిన మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ హరీష్ కుమార్, ఉపాధ్యాయులు రాజిత్ కుమార్, సౌరభ్, సెంథిల్ నాథన్, పాల్గొన్నారు.

### బ్రతికి యున్న వాడె భాగ్యశాలి

1.ఆ.వె.
మరణమన్న భయము మనిషికి సహజము
ప్రాణభయము వల్ల పోరు సలుపు
ఆస్తిపాస్తికన్న ఆయువే ముఖ్యము
కోటవారి మాట కోటి మూట !

2 .ఆ.వె.
అమ్మ తిట్టినదని,అవమానమున బిడ్డ
ఓర్పు లేక వోటమొప్పుకోక
ఆత్మహత్య మూర?పాలోచనా జేసి
కనులముందు బిడ్డ కన్ను మూసె !

3 .ఆ.వె.
జాబు లేదనొకడు,జంట లేదనొకడు
పంట నష్టమైన బాధ కొకడు
ఏసమస్యకైన ఎదిరించి నిలబడు
పారిపోకు పిరికి పంద వోలె !

4 .ఆ.వె.
ప్రేమ విఫలమాయె, పెళ్ళి కుదరదాయె
మందు దొరకకొకడు,మగడు గొట్ట
అత్తమామ గొట్ట,ఆడపడుచు దిట్ట
చచ్చువారు వట్టి చవటలగును !

5 .ఆ.వె.
బైకు కావలెనని బాధ్యత తెలియక
తండ్రిని విసిగించు తనయుడొకడు
ఇవ్వనంటె జూడు ఏమి జరుగునంటు
చేతికందు సుతుడు శవము గయ్యె !

6.ఆ.వె.
కొడుకు ఈసడించ,కోడలు గునియగా
ముసలి వారి మనసు మూగబోయె
సూటిపోటు మాట,చులకన జూసినా
ఆత్మహత్య వారి కధిక సుఖము !

7 .ఆ.వె.
చీకటి నడతలకు చిక్కులు వచ్చినా
ఆత్మహత్య జోలికరుగ రాదు
ఏ అనర్థమైన ఎదిరించి తీరాలి
ఆత్మహత్య మానుడనుజులార !

8 .ఆ.వె.
సాధనము పనులకు సాధ్యమౌ నేదైన
సాహస కథలన్ని చదువుకొనియు
తప్పులు గమనించి తగు మెలకువ నేర్చి
బతికి యున్న వాడె భాగ్యశాలి !

ప్రపంచ ఆత్మహత్యల దినం సందర్భంగా....

**కోట పెంటయ్య**
**విశ్రాంత భాషోపాధ్యాయులు. కారేపల్లి.**

## వృద్ధాశ్రమానికి పాలు పండ్లు వితరణ



**టి మీడియా, సెప్టెంబర్ 10,పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండల పరిధిలోని గొల్లగూడెం పంచాయతీకి చెందిన దోసపాటి నాగేశ్వరరావు 63వ పుట్టినరోజును బుధవారం ఆయన కుమారుడుచింటూ వృద్ధాశ్రమంలో ఘనంగానిర్వహించాడు. ఈ సందర్భంగా మంచికంటినగర్ లోని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధా శ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ అందజేశారు. వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో మత్స్య సంపత్, ముప్పారపు సత్యనారాయణ, వృద్ధాశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం మహరాజ్ దంపతులు పాల్గొన్నారు.

## పెద్దిపల్లిలో సింగరేణి వైద్య శిబిరం

**టి మీడియా, సెప్టెంబర్ 10, పినపాక ప్రతినిధి:**
సింగరేణి సేవా సమితి, వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం రామానుజవరం పంచాయతీలోని పెద్ది పల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 54 మంది గ్రామస్తులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వ్యాధి నియంత్రణ మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రతతో పాటు,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ ఇన్నయ్య గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ స్టాఫ్ నర్స్ అనంతలక్ష్మి, సేవ సమితి కోఆర్డినేటర్ కెవి మారేశ్వరరావు, హాస్పిటల్ సిబ్బంది రవి, రమా, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## గాంధీనగర్ ట్రైబల్ హాస్టల్ తనిఖీలు



**టీ మీడియా, సెప్టెంబర్ 10, (సింగరేణి) కారేపల్లి:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సింగరేణి మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ బుధవారం గాంధీనగర్ ట్రైబల్ హాస్టల్ ను సందర్శించారు. విద్యార్థుల సంక్షేమం, వసతుల మెరుగుదలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు వివరాలు, నిర్వహణ పద్ధతులను పరిశీలించారు. వంటశాల, స్టాక్ రూమ్‌ను తనిఖీ చేసి నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యత, వాడుకలో ఉన్న సరుకుల పరిశుభ్రతను పరిశీలించారు. డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహారం రుచి, నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.హాస్టల్ పరిసరాలను పరిశీలించిన ఎం. రవీంద్ర ప్రసాద్, వెంటనే శానిటేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. మలినాలు, చెత్త గుంపులు, దోమల పెరుగుదలకు అవకాశం లేకుండా క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, సురక్షిత వాతావరణం పాఠశాల నిర్వాహకుల ప్రధాన బాధ్యత అని గుర్తుచేసిన ఆయన, కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని అవసరమైన చర్యలు సమయానికి అమలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావు, తో పాటు పాఠశాల సిబ్బంది, వంటశాల కార్మికులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యాలు, ఆహార నాణ్యత, వసతుల మెరుగుదలపై అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో సర్వే



**టీ మీడియా అక్టోబర్ 10 కామేపల్లి:**రైతుల అన్ని రకాల భూముల సమస్యలను భూభారతి చట్టం ద్వారా వెంటనే పరిష్కరించాలని సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదవత్ శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కామేపల్లి, ఊటుకూరు గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేసి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఆ పోర్టల్ ఓపెన్ చేయలేదని అన్నారు. తమ తాతల కాలం నుండి అసైన్మెంట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు తక్షణమే పట్టాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులు ఎప్పటినుంచో తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రైతుల భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం కామేపల్లి తాహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో ధర్నా నిర్వహిస్తున్నామని హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లావుడియా బావ్ సింగ్, రామకృష్ణ, బాబు, కొర్ర టిక్లా హరి పాల్గొన్నారు.